(ఙ) $\frac{9}{8}\times\frac{32}{7}$ (చ) $\frac{50}{7}\times\frac{14}{7}$ (ఛ) $\frac{4}{7}\times\frac{2}{7}$ (జ) $\frac{13}{15}\times\frac{25}{26}$

2. సూక్ష్మీకరించుము.

(క) $(\frac{-16}{15}\times\frac{20}{8})-(\frac{15}{5}\times\frac{35}{5})$ (ఖ) $(\frac{13}{8}\times\frac{12}{13})+(\frac{-4}{9}\times\frac{3}{2})$

3. $x\times y = y\times x$ అని ఋజువు చేయుము.

(క) $x=\frac{1}{2}$, $y=\frac{3}{5}$ (ఖ) $x=\frac{2}{7}$, $y=\frac{-11}{8}$ (గ) $x=\frac{3}{5}$, $y=\frac{2}{9}$

5.4.4 అకరణీయ సంఖ్య భాగహారం

ఇంతకు మానం అకరణీయ సంఖ్యల గుణకారం గూర్చి మనం తెలుసుకున్నాం. వాటిని గుర్తు చేసుకొనుము.

$\frac{3}{4}$ ను దేనిచే గుణించిన లబ్ధం 1 వచ్చును.

$\frac{3}{4}$ ఒక భిన్నం 1 యొక్క లవం 3 హారం 4.

$\frac{3}{4}$ యొక్క విలోమ భిన్నంచే $\frac{3}{4}$ ను గుణించినచో లబ్ధం 1 వచ్చునని మీరు చెప్పగలరు.

ఖాళీలను పూరించుము.

$5\times\frac{1}{5}=$ ______	$\frac{-5}{8}\times$ ______ $=1$
$8\times$ ___ $=1$	$\frac{3}{-11}\times$ ______ $=1$
$\frac{4}{7}\times$ ____ $=1$	$\frac{7}{15}\times$ _____ $=1$

మీకు తెలుసా ?

రెండు అకరణీయ సంఖ్యల లబ్ధం 1 అయిన ఆ రెండు సంఖ్యలు ఒక దానికి ఒకటి గుణకార విలోమములు అగును.

- దిగువున గల రెండు అకరణీయ సంఖ్యల భాగహారాన్ని పరిశీలించుము.

మొదటి సోపానం $=\frac{3}{4}\div\frac{1}{2}$ యొక్క విలోమా

రెండవ సోపానం $=\frac{3}{4}\times\frac{2}{1}$

మూడవ సోపానం $=\frac{3\times2}{4\times1}=\frac{6}{4}=\frac{3}{2}$

పై భాగాహారాన్ని పరిశీలించి క్రింది ప్రశ్నలకు సమాదానం వ్రాయుము.

- ఏ భిన్నం ఏ భిన్నాన్ని భాగించినది ?
- భాగ హారంలో మొదటి సోపానంలో ఏం చేయాబడునది !
- భాగా హారంలో రెండవ సోపానంలో ఏమి చేయబడునది !
- భాగా హారంలో మూడవ సోపానంలో ఏమి చేయబడునది !

దీని వలన రెండు భిన్నాలను ఏ విధంగా భాగించాలో తెలుసుకొనగలిగామా! ఒక భిన్నం (విభాజ్యం) ను మరొక భిన్నం (విభాజకం) ద్వారా భాగించగా ఎంత వచ్చునో విభాజ్యనికి. విభాజకం యొక్క విలోమం చే గుణించగా లబ్ధం అంచే వచ్చును.

అకరణీయ సంఖ్యల భాగహారంలో ఈ నియమాన్ని మనం ఉపయోగించుకోవచ్చు.

ఉదాహరణ -1

$$\frac{5}{8}\div\frac{7}{3}=\frac{5}{8}\times\left(\frac{7}{3}\text{యొక్క విలోమం}\right)$$
$$=\frac{5}{8}\times\frac{3}{7}=\frac{5\times3}{8\times7}=\frac{15}{56}$$

ఉదాహరణ -2

$$\frac{1}{4}\div\left(\frac{-2}{5}\right)=\frac{1}{4}\times\left(\frac{-2}{5}\text{యొక్క విలోమం}\right)$$
$$=\frac{1}{4}\times\frac{5}{-2}=\frac{1\times5}{4\times(-2)}=\frac{5}{-8}=\frac{-5}{8}$$

మీకు తెలుసా ?

$\frac{-2}{5}$ ఏంతో $\frac{2}{-5}$ అంతే

ఉదాహరణ -3

$$\left(\frac{-2}{3}\right) \div \left(\frac{4}{11}\right) = \frac{-2}{3} \times \left(\frac{4}{11} \text{ యొక్క విలోమం}\right)$$

$$= \frac{-2}{3} \times \frac{11}{4} = \frac{-2 \times 11}{3 \times 4} = \frac{-22}{12} = \frac{-11}{6}$$

$$\left(\frac{-8}{5}\right) \div \left(\frac{-6}{7}\right) = \frac{-8}{5} \times \left(\frac{-6}{7} \text{ యొక్క విలోమం}\right)$$

$$= \frac{-8}{5} \times \frac{-7}{6} = \frac{(-8) \times (-7)}{5 \times 6} = \frac{56}{30} = \frac{28}{15}$$

పై నాలుగు ఉదాహరణలను పరిశీలించి క్రింది పట్టికను పూరించుము.

	1వ ఉదా	1వ ఉదా	2వ ఉదా	3వ ఉదా
మొదటి అకరణీయ సంఖ్య (విభాజ్యం)	$\frac{5}{8}$			
రెండవ అకరణీయ సంఖ్య (విభాజకం)	$\frac{7}{3}$			
రెండవ అకరణీయ సంఖ్య యొక్క విలోమం	$\frac{3}{7}$			
మొదటి అకరణీయ సంఖ్య, రెండవ అకరణీయ సంఖ్య యొక్క విలోమం ల లబ్ధం.	$\frac{15}{56}$			
మొదటి అకరణీయ సంఖ్య ధనాత్మకమా ! ఋణాత్మకమా !	ధనాత్మక			
రెండవ అకరణీయ సంఖ్య ధనాత్మకమా ! ఋణాత్మకమా !	ధనాత్మక			
భాగఫలం అకరణీయ సంఖ్య ధనాత్మకమా ! ఋణాత్మకమా !	ధనాత్మక			

పై పట్టిక నుండి మీరు ఏమి గమనించారు.

- పైద్రని ఒక ధన అకరణీయ సంఖ్యలో ధన అకరణీయ సంఖ్యచే భాగించినచో వబ్చ, భాగఫలం ఒక ధన అకరణీయ సంఖ్య అగును.
- ఏదైన ఒక ధన అకరణీయ సంఖ్యను ఋణ అకరణీయ సంఖ్యచే భాగించివచో వాజ్య భాగఫలం ఒక ఋణ ను అకరణీయ సంఖ్య అగును.

ఇదే విధంగా మూడు, నాల్గవ ఉదాహరణలను పరిశీలించి వ్రాయుము.

అభ్యాసం 5.5

1. క్రింది సంఖ్యల గుణకార విలోమమును వ్రాయుము.

(క) $\frac{5}{9}$ (ఖ) $\frac{-4}{3}$ (గ) -2 (ఘ) 8

(ఙ) $1\frac{1}{2}$ (చ) $\frac{11}{-12}$ (ఛ) $\frac{-2}{-19}$ (జ) $-2\frac{1}{7}$

2. భాగఫలం ను వ్రాయుము.

(క) $3\div\frac{4}{5}$ (ఖ) $\frac{-3}{5}\div 2$ (గ) $\frac{-4}{7}\div 3$ (ఘ) $\frac{1}{5}\div\frac{6}{7}$

(ఙ) $\frac{-1}{8}\div\frac{3}{4}$ (చ) $\frac{-7}{6}\div\left(\frac{-2}{3}\right)$ (ఛ) $\frac{-5}{6}\div\left(\frac{-1}{4}\right)$ (జ) $\frac{-3}{13}\div\left(\frac{-4}{65}\right)$

5.5. ధనాత్మక అకరణీయ సంఖ్యలను ధశాంశ భిన్నాలుగా మార్చుట -

భిన్నాలను ధశాంశ భిన్నాలుగా మార్చుటను గూర్చి మనం తెలుసుకున్నాం దిగువున కొన్ని భిన్నాలను దశాంశ భిన్నాలిలో మార్చిన విధానము ఇవ్వబడఁనది.

$\frac{7}{10}=0.7$ $\frac{17}{100}=0.17$ $\frac{11}{10}=1.1$

$\frac{123}{10}=12.3$ $\frac{9}{1000}=0.009$ $\frac{231}{1000}=0.231$

మీకు తెలుసా ?
ఏదైన ఒక భిన్నంలో హారం 10, 100, 1000, వంటి సంఖ్యలున్నచో వాటిని సులభంగా దశాంశ భిన్నలుగా మార్చగలం.

క్రింది ఉదాహరణలను పరిశీలించుము.

ఉదాహరణ -

(క) $\frac{1}{2}=\frac{1\times 5}{2\times 5}=\frac{5}{10}=0.5$

(ఖ) $\frac{3}{4}=\frac{3\times 25}{4\times 25}=\frac{75}{100}=0.75$

(గ) $\frac{3}{25}=\frac{3\times 4}{25\times 4}=\frac{12}{100}=0.12$

(ఘ) $\frac{3}{125}=\frac{3\times 8}{125\times 8}=\frac{24}{1000}=0.024$

చెప్పి చూడండి.
ఈ ఉదాహరణలలో భిన్నాలను దశాంశ భిన్నాలుగా మార్చుటకై ఏమి చేయడ మయినది ! అలా ఎందుకు చేయబడినది?

ప్రతీ ఉదాహరణలను భిన్న యొక్క హరాన్ని 10, 100, లేక 1000 వాటి (10 ఆధారం గల ఘతరాశీను) సంఖ్యలుగా మార్చుకొని దశాంశ భిన్నలుగా ఒక అకరణీయ సంఖ్య యొక్క హరంలోని కరణాంకాలు 2 లేక 5 వినహ కారణంకాలు లేనిచో ఆ అకరణీయ సంఖ్య దశాంశభిన్నంగా మారుతుంది.

కింది ధనాత్మక అకరణీయ సంఖ్యలను దశాంశభిన్నాలుగా మార్చి వ్రాయుము.

(క) $\frac{7}{8}$ (ఖ) $\frac{23}{125}$ (గ) $\frac{3}{16}$ (ఘ) $\frac{59}{200}$ (ఙ) $\frac{24}{25}$

5.5.1. భాగాహార పద్ధతి ద్వారా అకరణీయ సంఖ్యను దశాంశ సంఖ్యగా మార్చుట -

ప్రతీ అకరణీయ సంఖ్యను దశాంశ భిన్నంలోకి మార్చువచ్చును.

ఉదాహరణ -

$\frac{3}{4}$ ను దశాంశ భిన్నంలోనికి మార్చుము.

సాధన - మొదటి పద్ధతి - (భిన్నం యొక్క హరాన్ని 10 అధారాగా గల ఘతరాశిలోకి మార్చుకొనుట)

$$\frac{3}{8}=\frac{3\times125}{8\times125}=\frac{375}{1000}=0.375$$

రెండవ పద్ధతి - భాగా హరా ద్వారా

$$\begin{array}{r|l} & .375 \\ \hline 8 & 30 \\ & 24 \\ \hline & 60 \\ & 56 \\ \hline & 40 \\ & 40 \\ \hline & 0 \end{array}$$

$$\therefore\ \frac{3}{8}=0.375$$

ఉదాహరణ

భాగాహారం ద్వారా $\frac{16}{5}$ ను దశాంశ భిన్నంలోకి మార్చుము.

సధనా

$$
\begin{array}{r|l}
 & 3.2 \\
\hline
5 & 16 \\
 & 15 \\
\hline
 & \;\;10 \\
 & \;\;10 \\
\hline
 & \;\;\;0
\end{array}
$$

$\therefore \frac{16}{5} = 3.2$

పైన మనం తెలుసుకున్న దశాంశ భిన్నాలన్ని మరింత దశాంశ భిన్నాలు. ఎందుకన భాగాహారం వలన వచ్చే భాగఫలం పరిమితమై ఉంటుంది. మరియు శేషం 0 వచ్చును.

క్రింది ఉదాహరణను పరిశీలించండి.

ఉదాహరణ - $\frac{1}{3}$ ను దశాంశ భిన్నలలోకి మార్చుము.

$$
\begin{array}{r|l}
 & .3333 \\
\hline
3 & 10 \\
 & \;\;9 \\
\hline
 & \;10 \\
 & \;\;\;9 \\
\hline
 & \;\;10 \\
 & \;\;\;\;9 \\
\hline
 & \;\;\;10 \\
 & \;\;\;\;\;9 \\
\hline
 & \;\;\;\;\;1
\end{array}
$$

ఉచ్చట మీరు ఏమి గమనించారు.

ఈ భాగహారంలో భాగఫలంలో 3 మళ్ళీ మళ్ళీ వస్తుంది. శేషం 0 కాక పోవడం వలన ఈ భాగహారం ముగియుదు.

$\frac{1}{3} = 0.333...$ (ఇచ్చట 3 నకు అంతం లేదు)

ఈ దశాంశ భిన్నలను క్లుప్తంగా 0.3 గా వ్రాయ్యవచ్చును. (దీనిని పౌనకిపున దశాంశ భిన్నంగా చదువవలేను)

అందువలన $\frac{1}{3} = 0.\overline{3}$ ।

(ఖ) $\frac{6}{11}$ ను దశాంశ భిన్నంలోకి మార్చుము.

$$
\begin{array}{r|l}
 & .545454... \\
11 & 60 \\
 & 55 \\
\hline
 & 50 \\
 & 44 \\
\hline
 & 60 \\
 & 55 \\
\hline
 & 50 \\
 & 44 \\
\hline
 & 60 \\
 & 55 \\
\hline
 & 50 \\
 & 44 \\
\hline
 & 6
\end{array}
$$

మీకు తెలుసా ?
ఇచ్చట భాగఫలంలో 5, 4 లు పునరావృతం అయ్యెను. కావున భాగఫలాన్ని . 54 గా వ్రాయవచ్చును.

ఇచ్చట భాగఫలంలో 5, 4 లు పునరావలీతం అయ్యెను. కావున మనం ఎన్ని సార్లు భాగించినా భాగఫలంలో 5, 4 లు వరుసక్రమంలో వస్తాయి.

$\therefore \frac{6}{11} = 0.545454... = 0.\overline{54}$ ఇచ్చట 5 మరియు 4 లు పునరావలీతం అయ్యెను.

$\frac{25}{12}$

$$
\begin{array}{r|l}
 & 2.08333... \\
12 & 25 \\
 & 24 \\
\hline
 & 100 \\
 & 96 \\
\hline
 & 40 \\
 & 36 \\
\hline
 & 40 \\
 & 36 \\
\hline
 & 4
\end{array}
$$

చెప్పి చూడండి.
ఇచ్చట $\frac{25}{12}$ ను దశాంశ భిన్నంలో ఏ విధంగా వ్రాయాలి ? అలా ఎందుకు వ్రాయాలి.

పై ఉదాహరణలలోని దశాంశ భిన్నాలను అపరిమిత ఆవర్తిత దశాంశము అంటారు.

మీకు తెలుసా ?

- ఏదైనా అకరణీయ సంఖ్య యొక్క హారం యొక్క సామాన్య కారణంకాలు 2 లేక 5 తప్ప ఇతర కారణాంకాలు కానిచో అకరణీయ సంఖ్య అపరిమిత దశాంశ భిన్నంగా మారగలదు. అకరణీయ సంఖ్య పరిమిత దశాంశ భిన్నం అగుటకు దాని హరా యొక్క సామాన్య కారణింకాలు కేవలం 2 లేక 5 లేక 2 మరియు 5 అయిఉండవలెను.

  $: \frac{4}{5}, \frac{3}{8}, \frac{7}{25}$ మొదలగునవి.

- ఒక అకరణీయ సంఖ్యలోని సామాన్య కారణాంకాలు 2 మరియు 5 వినహా ఇతర కారణాంకాలు అయినచో దానిని దశాంశ భిన్నంలోకి మార్చినచో అది అపరిమిత అవర్తిత దశాంశ భిన్నలు అగును.

  $: \frac{1}{3}, \frac{6}{11}, \frac{73}{7}, \frac{2}{15}$ మొదలగునవి.

5.5.2. ఋణాత్మక అకరణీయ సంఖ్యలను దశాంశ భిన్నాలుగా మార్చుట.

క్రింది ఉదాహరణలను పరిశీలించండి.

ఉదా-1 $$\frac{-4}{5}=\frac{-4\times2}{5\times2}=\frac{-8}{10}=-\left(\frac{8}{10}\right)=-0.8$$

ఉదా-2 $$\frac{-19}{4}=\frac{-19\times25}{4\times25}=\frac{-475}{100}=-\left(\frac{475}{100}\right)=-4.75$$

ఉదా-3 $$\frac{-1}{3}=-\left(\frac{1}{3}\right)=-(0.333....)=-0.\bar{3}$$

గుర్తించుకొనుము : $-\frac{p}{q}$ యొక్క దశాంశ రూపము $=-(\frac{p}{q}$ యొక్క దశాంశరూపం)

అభ్యాసం 5.6

1. క్రింది అకరణీయ సంఖ్యల హారాన్ని 10 యొక్క ఘతరాశులుగా కూర్చుకొని దశాంశ భిన్నలలోకి మార్చుము.

(క) $\frac{2}{5}$ (ఖ) $\frac{21}{20}$ (గ) $\frac{-5}{4}$ (ఘ) $\frac{-16}{25}$

2. క్రింది అకరణీయ సంఖ్యలను భాగహార ప్రక్రియాద్వారా దశాంశ భిన్నాలలోకి మార్చుము.

(క) $\frac{3}{5}$ (ఖ) $\frac{7}{8}$ (గ) $\frac{9}{16}$ (ఘ) $\frac{10}{3}$

(ఙ) $\frac{-11}{5}$ (చ) $\frac{5}{11}$ (ఛ) $\frac{2}{15}$ (జ) $\frac{-2}{15}$

3. భాగహారం చేయకుండా కింది అకరణీయ సంఖ్యలలో ఏవి పరిమిత దశాంశాలు ఏవి అపరిమిత దశాంశాలు అగునో వ్రాయుము.

(క) $\frac{9}{4}$ (ఖ) $\frac{17}{40}$ (గ) $\frac{15}{11}$ (ఘ) $\frac{22}{7}$

(ఙ) $\frac{29}{250}$ (చ) $\frac{37}{21}$ (ఛ) $\frac{49}{14}$ (జ) $\frac{126}{45}$

$\frac{1}{2}+\frac{1}{3}+\frac{1}{5}$ ను దశాంశ భిన్నాలలోకి మార్చి అది పరిమిత లేక అపరిమిత దశాంశమా వ్రాయుము.

$\frac{11}{135}$ ను దశాంశ భిన్నంలోనికి మార్చి ఆ భాగహారం చేయకుండానే అది పరిమిత లేక అపరిమిత దశాంశ భిన్నమా ఏవిధంగా తెలుసుకోగలరో వ్రాయుండి.

5.6 అకరణీయ సంఖ్యలను గణిత ప్రక్రియలందు ప్రయోగించుట -

ఉదా-

ప్రకాశ్ A స్థానం నుండి $2\frac{3}{5}$ కి.మీ. తూర్పు దిశగా నడచిన తరువాత అచ్చట నుండి పడమరగా $4\frac{5}{7}$ కి.మీ. వెనుకకు వచ్చెను. అయిన అతడు A నుండి ఏ దిక్కులో నంత దూరంలో ఉండెను.



సాధనా - A నుండి తూర్పు వెళ్ళిన దూరం ధనాత్మకము అయినచో పడమర దిశగా వెళ్ళిన దూరం ఋణాత్మకం అగును. అనుకుంటాం.

కావున ప్రకాష్ నడచిన దూరం $= 2\frac{3}{5} + \left(-4\frac{5}{7}\right) = \frac{13}{5} + \left(\frac{-33}{7}\right) = \frac{13\times7+(-33)\times5}{5\times7}$

$$= \frac{91+(-165)}{35} = \frac{-74}{35} = -2\frac{4}{35}$$

ఇచ్చట దూరం ఋణ సంఖ్య అగుటవలన ప్రకాష్ A స్థానం నుండి పడమర దీశగా $2\frac{4}{35}$ కి.మి. దూరంలో ఉండెను.

ఉదా-2

ఒక త్రిభుజంలోని మూడు భుజాల పొడవులు వరుసగా $4\frac{3}{4}$ సెం.మి., $3\frac{1}{2}$ సెం.మి. $6\frac{2}{3}$ సెం.మి. అయిన దాని చుట్టుకొలత ఎంత ?

సాధన -

త్రిభుజ చుట్టుకొలలు = $4\frac{3}{4}$ సెం.మీ.+ $3\frac{1}{2}$ సెం.మీ.+ $6\frac{2}{5}$ సెం.మీ.



$= \left(\frac{19}{4} + \frac{7}{2} + \frac{32}{5}\right)$ సెం.మీ.

$= \left(\frac{19\times5+7\times10+32\times4}{20}\right)$ సెం.మీ.

$= \left(\frac{95+70+128}{20}\right)$ సెం.మీ.$= \frac{293}{20}$ సెం.మీ.

$= 14\frac{13}{20}$ సెం.మీ.

మీకు తెలుసా ?
త్రిభుజం యొక్క మూడు భుజాల పొడవుల మొత్తం దాని చుట్టుకొలత అగును.

$\therefore$ త్రిభుజ చుట్టు కొలత $14\frac{13}{20}$ సెం.మీ.

ఉదాహరణ - 3

ఒక దీర్ఘ చతురస్రం పోడవు వెడల్పులు వరుసుగా $41\frac{2}{3}$ మీ.$18\frac{3}{5}$ మీ. అయిన దాని వైశల్యం ఎంత ?

సాధనా -

దీర్ఘ చతురస్రం పోడవు= $41\frac{2}{3}$ మీ.= $\frac{125}{3}$ మీ.

వెడల్పు $= 18\frac{3}{5}$ మీ. $= \frac{93}{5}$ మీ.

$\therefore$ దీర్ఘ చతురస్రం వేశాల్యం $\times$ పోడవు వెడల్పు

$$= \left(\frac{125}{3}\times\frac{93}{5}\right) \text{ చ.మీ.}$$

$$= \left(\frac{25}{1}\times\frac{31}{1}\right) \text{ చ.మీ.}$$

$$= 775 \text{ చ.మీ.}$$

చెప్పి చూడండి.
ఈ దీర్ఘ చతురస్రం పాడవును సగానికి. తగ్గించి వెడల్పును రెండంత చేసిన ఏర్పడే కొత్త దీర్ఘ చతురస్రం వైశాల్యం, మొదటి దీర్ఘ చతురస్రం వైశాల్యం, అనుపాతమెంతో తెలుసుకొని వ్రాయండం.

$\therefore$ దీర్ఘ చతురశ్ర వేశాల్య 775 చ. మీ.

ఉదా-4

రెండు అకరణీయ సంఖ్యల లబ్ధం $\frac{-8}{65}$ అందులో ఒకటి $\frac{5}{26}$ అయినచో రెండవది ఎంత ?

సాధన -

రెండు అకరణీయ సంఖ్యల లబ్దం $= \frac{-8}{65}$

అందు ఒక సంఖ్య $= \frac{5}{26}$

$\therefore$ రెండవ సంఖ్య$= \frac{-8}{65} \div \frac{5}{26}$

$$= \frac{-8}{\cancel{65}_{5}} \times \frac{\cancel{26}^{2}}{5}$$

$$= \frac{-16}{25} \quad \text{(జవాబు)}$$

మీకు తెలిసా ?

a,bలు రెండు సంఖ్యలు అయిన

$a \times b = ab$

$ab \div a = b$

$ab \div b = a$

అభ్యాసం 5.7

1. ఒక త్రిభుజం యొక్క మూడు భుజాల పోడవులు వరుసగా $2\frac{1}{3}$ సెం.మీ., $3\frac{1}{2}$ సెం.మీ., $4\frac{2}{5}$ సెం.మీ. అయిన ఆ త్రిభుజం చుట్టుకొలత ఎంత ?



2. కమల్ తన ఇంటి నుండి $\frac{2}{5}$ కి.మీ. ఉత్తర దిశగా వేళ్లి అచ్చట నుండి $1\frac{3}{4}$ కి.మీ. దక్షిణ దిశగా వెళెను. అయిన ఇపుడు అతడు తన ఇంటికి ఏ దిశలో ఎంత దూరంలో ఉన్నాడు !

3. రెండు అకరణీయ సంఖ్యల మొత్తం-9 అందులో ఒకటి $\frac{15}{8}$ అయిన రెండవ సంఖ్య ఎంత ?

4. మేరి ప్రతిదినం $5\frac{2}{3}$ గంటలు చదువును. అమె $2\frac{4}{5}$ గం. గణితం స్తస్తం చదువుతుంది. అయిన ఇతర విజ్ఞాన చదువుటకై ఎంత సమయా వినియోగిస్తుటుంది.

5. $9\frac{4}{3}, 5\frac{5}{6}$ మొత్తం $11\frac{2}{5}, 7\frac{1}{3}$ ల మొత్తం ల మధ్య భేదం ఎంత ?

6. ఒక చతురస్రాకారపు అడస్థలం యొక్క భుజం పోడవు $5\frac{3}{4}$ మీ. అయిన దాని వైశాల్యం ఎంత ? చుట్టుకొలత ఎంత ? అటస్థలం చుట్టూ కంటె వేయటకు మీటరుకు రూ.8 చావున ఎఇాత ఖర్చు అగును.

7. ఏ సంఖ్యకు $\frac{-8}{5}$ చే గుణించిన లబ్ధం 36 వచ్చును ?

8. రెండు అకరణీయ సంఖ్యల లబ్ధం $\frac{-16}{9}$ అందు ఒకటి $\frac{-4}{3}$ అయిన రెండవది ఎంత ?

5.7 అకరణీయ సంఖ్యల పరమమానం

పూర్ణ సంఖ్యల పరమమానం కనుగొనుటకు గూర్చి మనం ఇది వరకే తెలుసుకున్నాం.

3 యొక్క పరమానం $= |3| = 3$

7 యొక్క పరమానం $= |7| = 7$

-6 యొక్క పరమమానం$= |-6| = 6$

-15 యొక్క పరమమానం$= |-15| = 15$

మీకు తెలుసా ?

ఒక పూర్ణ సంఖ్య అయినచో దాని పరమమానంను lml రూపంలో వ్రాయవలెను. దానిని m యొక్క పరమమానం అని చదవవలెను.

అదే విధంగా అకరణీయ సంఖ్యలలో కుడ పరమమానం కలదు. ఎందుకంటే అకరణీయ సంఖ్యలను సఅఖ్యారేఖ చుపించగలుగుచున్నాం.

$\frac{-2}{3}, \frac{2}{3}$ లను క్రింది విధంగా సంఖ్య రేఖలపై చూడండి.



$\therefore$ O మూల బిందువును సంఖ్యారేఖలో 0 (సున్న) గా తీసుకోబడదనది.

ఇప్పుడు సంఖ్యారేఖపై O, A ల మధ్య దూరం $\frac{2}{3}$ యూనిట్లు. O, B మధ్య దూరం కూడా $\frac{-2}{3}$ యునిట్లు

$\therefore$ $\frac{-2}{3}$ యొక్క పరమమానం $= \left|\frac{-2}{3}\right| = -\left(\frac{-2}{3}\right) = \frac{2}{3}$

$\frac{2}{3}$ యొక్క పరమమానం $= \left|\frac{2}{3}\right| = \frac{2}{3}$

మీకు తెలుసా?

x ధనాత్మకం అయిన $|x|$ ధనాత్మకం

x ఋణాత్మకం అయిన $|x|$ ధనాత్మకం

x = 0 అయిన $|x|$ = 0

అకరణీయ సంఖ్యల పరమమానం అనగా మీరు ఏమి గమనించారు ?

- x ఒక ధనాత్మక అకరణీయ సంఖ్య అయినచో అది $|x| = x$ అగును.
- x ఒక ఋణాత్మక అకరణీయ సంఖ్య అయినచో అది $|x| = x$ అగును.

ఉదాహరణ

సరి చూడుము.

క) $x = \frac{3}{5}$, $y = \frac{-4}{3}$, అయిన $|x+y| < (|x|+|y|)$

ఖ) $x = \frac{4}{7}$, $y = \frac{5}{3}$, అయిన $|x+y| = |x|+|y|$

గ) $x = \frac{-2}{5}$, $y = \frac{-3}{2}$, అయిన $|x+y| = |x| + |y|$

సాధన

క) $x = \frac{3}{5}$ $y = \frac{-4}{3}$

ఎడమ వైపు $|x+y| = \left|\frac{3}{5} + \left(\frac{-4}{3}\right)\right|$

$= \left|\frac{9+(-20)}{15}\right|$

$= \left|\frac{(-11)}{15}\right|$

$= \frac{11}{15}$

కుడి వైపు. $= |x|+|y|$

$= \left|\frac{3}{5}\right| + \left|\frac{-4}{3}\right|$

$= \frac{3}{5} + \frac{4}{3}$

$= \frac{9+20}{15}$

$= \frac{29}{15}$

$\therefore$ ఎడమ వైపు విలువ < కుడి వైపు విలువ

అనగా $|x+y| < (|x| + |y|)$

$x = \frac{4}{7}$ $\quad$ $y = \frac{5}{3}$

ఎడమ వైపు $= |x+y| = \left|\frac{4}{7}+\frac{5}{3}\right| = \left|\frac{12+35}{21}\right| = \left|\frac{47}{21}\right| = \frac{47}{21}$

కుడి వైపు $= |x|+|y| = \left|\frac{4}{7}\right| + \left|\frac{5}{3}\right| = \frac{4}{7}+\frac{5}{3} = \frac{12+35}{21} = \frac{47}{21}$

$\therefore$ ఎడమ వైపు = కూడిన వైపు

అనగా $|x+y| = (|x|+|y|)$

(గ) $x = \frac{-2}{5}$ $\quad$ $y = \frac{-3}{2}$

ఎడమ వైపు $= \|x+y\| = \left\|\frac{-2}{5}+\left(\frac{-3}{2}\right)\right\| = \left\|\frac{(-4)+(-15)}{10}\right\| = \left\|\frac{-19}{10}\right\| = \frac{19}{10}$	కూడిన వైపు $= \|x\|+\|y\| = \left\|\frac{-2}{5}\right\|+\left\|\frac{-3}{2}\right\| = \frac{2}{5}+\frac{3}{2} = \frac{4+15}{10} = \frac{19}{10}$

అనగా $|x+y| = |x|+|y|$

ఉదాహరణ -

$x = \frac{-3}{5}$ మ $y = \frac{-2}{7}$ అని ఋజువు చేయుము.

$|x \times y| = |x| \times |y|$

మీకు తెలుసా ?

x ధనాత్మకం లేక ఋణాత్మకం అయిన మరియు y ధనాత్మక లేక ఋణాత్మక అయినప్పటికి అగును.

$|x \times y| = |x| \times |y|$

ఎడమ వైపు $= |x \times y| = \left|\frac{-3}{5} \times \frac{-2}{7}\right|$

$= \left|\frac{(-3)\times(-2)}{5\times 7}\right|$

$= \left|\frac{6}{35}\right| = \frac{6}{35}$

కూడిక వైపు $= |x| \times |y| = \left|\frac{-3}{5}\right| \times \left|\frac{-2}{7}\right|$

$$= \frac{3}{5} \times \frac{2}{7} = \frac{3\times 2}{5\times 7}$$

$$= \frac{6}{35}$$

అనగా ఎడమ వైపు = కూడిక వైపు

$|x\times y| = |x| \times |y|$ విలువ

అభ్యాసం 5.8

1. క్రింది అకరణీయ సంఖ్యల పరమమానం నిర్ణయించండి.

   క) $\frac{1}{-5}$ ఖ) $\frac{1}{2}$ గ) $\frac{-3}{-2}$ ఘ) $\frac{-26}{21}$

2. x విలువ ను ఉపయోగించి $|x| = |-x|$ అని ఋజువు చేయండి.

   క) 4 ఖ) -9 గ) $\frac{-3}{7}$ ఘ) $\frac{3}{-8}$

3. x, y విలువలను ఉపయోగించి $|x + y| = |x| + |y|$ అవి ఋజువు చేయండి.

   క) $x = \frac{2}{3}, y = \frac{1}{5}$ ఖ) $x = \frac{-3}{4}, y = \frac{-3}{2}$

4. విలువలను ఉపయోగించి $|x + y| < (|x| + |y|)$ అగునో ! కాదో ! ఋజువు చేయుము.

   క) $x = -8,\ y = 5$ ఖ) $x = \frac{4}{3}, y \frac{-7}{9}$

5. x, y విలువలను ఉపయోగించు $|x \times y| = |x| \times |y|$ అని ఋజువు చేయుము.

   క) $x = \frac{-4}{5}$, $y = \frac{2}{3}$ ఖ) $x = \frac{-5}{11}$, $y = \frac{-3}{7}$

5.8 రెండు అకరణీయ సంఖ్యల మధ్య గల అకరణీయ సంఖ్యలను కనుగొనుట -

అకరణీయ 7 సహజ సంఖ్యలు కలవని మనకు తెలుసు. అవి 3,4,5,6,7,8,9 కలవని సరికు చేప్పెను. అదే విధంగా -4 మరియు 4 మధ్య 7 పూర్ణసంఖ్యలు కలవని, అవి -3, -2, -1, 0 1, 2, 3 అవి అబ్దుల్ చెప్పెను రెండు పూర్ణ సంఖ్యల మధ్య ఒక నిర్ధిష్ట సంఖ్యలో పూర్ణ సంఖ్యలు కలవు.

రెండు అకరణీయ సంఖ్యల మధ్య ఎన్ని అకరణీయ సంఖ్యలు కలవున లేదా రెండు అకరణీయ సంఖ్యలను తీసుకొని రెండఽంటిని సమాన దారాలు $\frac{-2}{3}$ ఆ $\frac{-3}{7}$ గల అకరణీయం సంఖ్యలుగా మార్చి క్రింది విధముగా వ్రాసినవి.

$$:\frac{-2}{3}=\frac{-2\times7}{3\times7}=\frac{-14}{21} \text{ ఆ } \frac{-3}{7}=\frac{-3\times3}{7\times3}=\frac{-9}{21}$$

$$\frac{-14}{21}<\frac{-13}{21}<\frac{-12}{21}<\frac{-11}{21}<\frac{-10}{21}<\frac{-9}{21}$$

$$\frac{-2}{3}<\frac{-13}{21}<\frac{-12}{21}<\frac{-11}{21}<\frac{-10}{21}<\frac{-3}{7}$$

చెప్పి చూడండం ?
-1,1 మధ్య ఎన్ని అకరణీయ సంఖ్యలు కలవు ! -2,-30 మధ్య ఎన్ని అకరణీయసంఖ్యలు కలవు

లేక $\frac{-2}{3}$ ఆ $\frac{-3}{7}$

అనగా $\frac{-2}{3}$ ఆ $\frac{-3}{7}$ మధ్య ఎన్ని అకరణీయ సంఖ్యలు కలవు. తిరిగి అబ్దుల్ ల హరాలు సమానం చేయుటకై క్రింది విధంగా చేసెను. అతను రెండు అకరణీయ సంఖ్యల యొక్క హరం 42 గా మార్చెను.

$$\frac{-2}{3}=\frac{-2\times14}{3\times14}=\frac{-28}{42} \text{ ఆ } \frac{-3}{7}=\frac{-3\times6}{7\times6}=\frac{-18}{42}$$

మరియు $\frac{-28}{42}$ ఆ $\frac{-18}{42}$ మధ్య గల అకరణీయ సంఖ్యలను క్రింది విధంగా వ్రాసెను.

$$\frac{-28}{42}<\frac{-27}{42}<\frac{-26}{42}<\frac{-25}{42}<\frac{-24}{42}<\frac{-23}{42}<\frac{-22}{42}<\frac{-21}{42}<\frac{-20}{42}<\frac{-19}{42}<\frac{-18}{42}$$

$$\Rightarrow -\frac{2}{3}<\frac{-9}{14}<\frac{-13}{21}<\frac{-25}{42}<\frac{-4}{7}<\frac{-23}{42}<\frac{-11}{21}<\frac{-1}{2}<\frac{-10}{21}<\frac{-19}{42}<\frac{-3}{7}$$

లీనా $\frac{-2}{3}$ ఆ $\frac{-3}{7}$ మధ్య గల 4 అకరణీయ సంఖ్యలను వ్రాయగా అబ్దుల్ 9 అకరణీయ సంఖ్యలను వ్రాసెను.

కావున మనము వెలేని రెండు అకరణీయ సంఖ్యల మధ్య అనంత అకరణీయ సంఖ్యలను ఉంచగలము.

సాధించుము

క) $\frac{1}{2}$ $\frac{1}{5}$ మధ్య గల ఐదు అకరణీయ సంఖ్యలను వ్రాయుము.

ఖ) $\frac{2}{7}$ $\frac{-1}{7}$ ల మధ్య గల మూడు అకరణీయ సంఖ్యలను వ్రాయుము.

2,3 ల మధ్య మూడు అకరణీయ సంఖ్యలను ఉంచుము.

మొదట - 2, 3 లను సమాన హారము గల అకరణీయ సంఖ్యలుగా మార్చవలెను. 2, 3 లను 4 హారంగాగల అకరణీయ సంఖ్యలుగా మార్చినాటు అనుకుందాం.

$$2 = \frac{8}{4}$$

$$3 = \frac{12}{4}$$

$$\frac{8}{4} < \frac{9}{4} < \frac{10}{4} < \frac{11}{4} < \frac{12}{4}$$

$$\Rightarrow 2 < \frac{9}{4} < \frac{5}{2} < \frac{11}{4} < 3$$

మీకు తెలుసా ?

$\Rightarrow$ దీనీ అర్థం ఇది దీనిని తెలియజేయును

అనగా 2, 3 ల మధ్య గల మూడు అకరణీయ సంఖ్యలు $\frac{9}{4}, \frac{5}{2}, \frac{11}{4}$

ఈ విధంగా 2, 3 ల మధ్య అసంఖ్యకమైన అకరణీయ సంఖ్యలను కనుగొనవచ్చును.

అభ్యాసం 5.9

1. 3, 4 మధ్య గల మూడు అకరణీయ సంఖ్యలను కనుగొనుము.

2. -1 1 మధ్య గల మూడు అకరణీయ సంఖ్యలను కనుగొనుము.

3. $\frac{-2}{5}$ $\frac{2}{5}$ ల మధ్య గల నాలుగు అకరణీయ సంఖ్యలను కనుగొనుము.

4. $\frac{-1}{2}$ $\frac{1}{2}$ ల మధ్య గల మూడు అకరణీయ సంఖ్యలను కనుగొనుము.

6వ అధ్యాయం

బీజ గణితం

6.1. ఉపోద్ఘాతం

అరవ తరగతిలో చలరాశులు, బీజగణిత రాశులకు సంబంధించిన పదాలు, పదాల గుణకాల గూర్చి కొంత తెలుసుకున్నాం. వాటిని గుర్తుకు తెచ్చుకుందాం.

చలరాశి

మొదట బీజగణితంలో చలరాశుల అవశ్యకతను గూర్చి తెలుసుకుందాం చలరాశులు $x, y, l, m,$........ ద్వారా కేవలం ఘుచించబడును. $x, y, l, m,$........ లను అక్షర బీజాలు లేక బీజీయాలు అంటారు. ఇవి ఏనో ఒక సంఖ్యకు సంకేతం. అనగా ఒక నిర్దిష్టమైన విలువ లేనిచో స్థిరసంఖ్య విలువలో మార్పులేదు.

పదాలు - బిజయ సమాసాలు -

చలరాశి, స్థిరరాశి విలువలు తీసుకొని పదాలు ఏర్పడతాయి. కొన్ని పదాలలో ఒక బీజ గణితరాశి ఏర్పడుతుంది. క్రింది ఉదాహరణలను గమనించండి -

$4x+5$ ఒక బీజీయ సమాసము

$4x, 5$ లు విచిన్న పదాలు.

అదే విధంగా $3-4xy+5x^2, 10y-x$ మొదుగునవి దిక్కొక్క బీజీయ సమసాం ఆ రాశులలో గల x, y లు ఒక్కొక్క చలరాశులు.

$3-4xy+5x^2$ అనునది మూడు పదాలుగల బీజీయసమానం కాగా, $10y-x$ రెండు పదాలు గల బీజయ సమనం రెండుకాని అంతకంటె ఎక్కువ (గాని) పదాలు గలబిజస మాసాలను బిహ పదులు అంటారు.

గుణకము -

ఒక పదులో గల రెండు కారకాలలో ఒకలు మరొక దానికి గుణకము అనిఅంటారు.

ఉదాహరణ -

$2ab$ పదంలో 2 ఒక సంఖ్యా పరమైన గుణకం.

$2a, b$ యొక్క గుణకం.

$2b, a$ యొక్క గుణకం.

సజాతి - విజాతి పదాలు -

పదమునుదలి చలరాశులు సమానమైన, చలరాశుల ఘాతాలు సమానమువైన ఆ పదాలను సజాతి పదాలు అంటారు. మిగిలిన వాటిని విజాతి పదాలు అంటారు.

ఉదా -

$12x, -2x, 7x, x$ మొదలగునవి సజాతి పదాలు.

$7xy, 3x^2y, -2x$ మొదలగునవి విజాతి పదాలు.

అభ్యాసం 6.1

1. క్రింది బీజాయ సమాసాలలోనిట పదాలనే నిర్ణయించి వాటిని వేరు వేరుగా వ్రాయండి.

క) $-4x+5$ ఖ) $-4x+5y$ గ) $3y+2y^2$

ఘ) $1+x+x^2$ ఙ) $5xy^2+5x^2y-3xy$ చ) $Pq+q$

ఛ) $4p^2-3q^2$ జ) $2x+\frac{1}{4}$

2. ఇచ్చట బీజయ సమాసలలోని స్థిరసంఖ్యలను, బిన్నమైన ఇతర ప్రతి పదం యొక్క సంఖ్యల గుణకాలను వ్రాయండి.

క) $5-3t^2$ ఖ) $7xy-5x^2-2$ గ) $-P^2q^2+7pq$

ఘ) $x+2xy+3y$ ఙ) $m+3n$

3. చలరాశులుగల పదాలను గుర్తించి, ఆ పదాలలోని యొక్క గుణకాన్ని నిర్ణయించండి.

క) xy^2+x ఖ) $13y^2-8xy$ గ) $2-x$

ఘ) $x+y+2$ ఙ) $12xy^2+25$ $7xy+xy^2$

4. క్రింది వానిలో సజాతి పదాలను ఒకటిగా వ్రాయుము.

క) $4-xy^2, -4yx^2, 8x^2, 2xy^2, 7y, -11x^2, -100x, -11yz, 20x^2y, 5x, -3$

ఖ) $10pq, 7p, 8q, p^3q^2, 7qp, -100p, -23, 12q^2p^2, -3p, 7, 20q^2p^3, 78pq, 13p^2q, qp^2, 701p^2$

6.2. బీజయ సమాసం కూడికలు - తీసివేతలు -

క్రింది పరిస్థితులను పరిశీలించండి.

మొదట పరిస్థితి - ఒక పండ్ల దుకాణంలో నవీన్ ఎన్ని కమలాపండ్లు, కొనెనో, దానికి రెట్లు వంతుల కంటె మూడు తక్కువగా సిమన్ కమలా పండ్లను కొన్నడి. నవీన్ కొన్ని పండ్లు సంఖ్య మనకు తెలిసినట్లైతే సిమన్ కొన్న పండ్లు సంఖ్య మనం తెలుసుకొగలం. నవీన్ కొన్న పండ్లు సంఖ్యను టలరాశి x తో సూచించుదాం.

అనగా నవిన్ కొన్ని పండ్లు సంఖ్య = x అనుకొనుము.

ఇప్పుడు నవీన్, సిమన్ మొత్తం ఎన్ని పండ్లు కొన్నారో తెలుసుకొనుటకు ప్రయత్నించుదాం.

నవీన్, సిమన్ కొన్ని మొత్తం పండ్లు తెలుసుకొనుటకై $x, 2x-3$ కూడిక చేయవలెను.

$x, 2x-3$ లు ఒక్కొక్కటి ఒక్కొక్క బీజీయ సమాసము. ఆ రెండు రాశులను కూడిక చేసినచో నవీన్, సిమన్ కొన్ని పండ్లు సంఖ్య తెలుస్తుంది.

రెండవ పరిస్థితి -

x మీ పొడవు y మీ వెడల్పు గల దీర్ఘ చరురస్రం యొక్క వైశాల్యం 15 చ. మీ. అధికంగా కాగా మరొక చతురస్ర వైశాల్యం కంటె 7 చ. మీ. తక్కువ అయిన మొదటి చతురస్ర వైశాల్యం, రెండవ చతురస్రవైశాల్యం కంటె ఎన్ని చ.కీ.మీ. అధికం.

ఇచ్చట దీర్ఘ చతురస్త్ర వైశాల్యం = పొడవు × వెడల్పు

$= x \times y = xy$ చ.మీ.

మొదటి చతురస్త్రం వైశాల్య $= (xy+15)$ చ.మీ.

రెండవ చతుస్త్రం వైశాల్యం $= (xy-7)$ చ.మీ.

ఈ రెండు బీజయ సమాసాల తీసివేత వలన మన ప్రశ్నకు సమాధానం లభిస్తు సజాతి పదాల కూడిక, తీసివేతలను గూర్చి మనం అరవ తరగతిలో తెలుసుకున్నాం. వాటిని గుర్తుకు తెచ్చుకొండి.



మొత్తం ఎన్ని మామిడి పండ్లు అయ్యాయి



ఇచ్చట 3 మామిడి పండ్లు + 5 మామిడి పండ్లు =................................పండ్లు

3 మామిడి పండ్లు, 5 అరటి పండ్లు, ఒక్కటైనచో 8 మామిడి పండ్లు లేక అరటి పండ్లు అని చెప్పగలమా.
ఒకే రకానికి చెందిన పండ్లును ఒక్కటి చెసిమొత్తాన్ని చెప్ప గలము.

మీకు తెలుసా ?

రెండుగాని, అంతకంటె ఎక్కువ సజాతి పదాలను కలుపునప్పుడు సజాతి పదాల సంఖ్యా గుణాల మొత్తం తెలుసుకొనవలెనం.

> మీకు తెలుసా?
> రెండు లేక అంతకంటే ఎక్కువ సమజాతీయ పదాలను కూడిక చేయుటకు మొదట వాటి సంఖ్యా గుణకాలను కూడిక చేయవలెను

ఉదాహరణ-1

$3x$, $4x$ ల మొత్తం ఎంత ?

సాధన :

$$3x+4x = 3\times x+4\times x$$
$$=(3+4)\times x$$
$$=7\times x = 7x$$ (ఇచ్చట విజగన్యయం ఉపయోగించబడినది)

$$\therefore 3x+4x = 7x$$

ఉదాహరణ -2

$2xy, 3xy$ మరియు $5xy$ మొత్తం ఎంత ?

సాధన :

x

$$2xy+3xy+5xy = 2\times xy+3\times xy+5\times xy$$
$$=(2+3+5)\times xy$$
$$=10\times xy = 10xy$$

$$\therefore 2xy+3xy+5xy = 10xy$$

> **మీకు తెలుసా ?**
> సజాతి పదాలను తీసివేయు నపుడు పదాల సంఖ్య గుణకాలను తీసివేయవలెను. ఇది సజాతి పదాల సమాన ధర్మం.

ఉదాహరణ - 3

$5ab$ నుండి $3ab$ ను తీసివేయుము.

సాధన :

$$5ab-3ab = 5\times ab-3\times ab$$
$$=(5-3)\times ab$$
$$=2\times ab = 2ab$$

> గుర్తుంచుకొండి -
> విజాతి పదాల కూడిక, తిసివేత వలన కొత్త పదం లభించదాం $2x^2, 3xy$ ల మొత్తం $2x^2+3xy$ అగును.

6.2.1 బీజీయ సమసాల మొత్తం కనుగోనుట -

ఉదాహరణ -4

లను కుడము $7x-3y-2x+7y-4x$

సాధనా $7x-3y-2x+7y-4x$

$=7x-2x-4x-3y+7y$

$=(7-2-4)x+\{(-3)+7\}y$

$=(7-6)x+(7-3)y$

$=1\times x+4\times y=x+4y$

పై ఉదాహరణను పరిశీలించి క్రింది ప్రశ్నలకు సమాధానం రాయండి.

- ఏ గణిత అంశాలు సూక్షకరించవలెను?
- ఇందులో మొత్తం ఎన్ని పదాలు కలవు ?
- చలరాశి, చలరాశిలు గల పదాలను గుర్తించండి.
- చలరాశి గల పదాల మొత్తం ఎంత !
- చలరాశి గల పదాల మొత్తం ఎంత !
- మొత్తం జవాబు ఎంత ?

ఉదాహరణ - 5

$2x+5y-8$ మరియు $4x-3y$ బిజయ సమాసాల మొత్తం ఎంత ?

సాధన

$2x+5y-8$ $4x-3y$ ల మొత్తం $=2x+5y-8+4x-3y$

$=(2x+4x)+\{5y+(-3y)\}-8$ (సజతి పదాల

$=(2+4)x+\{5+(-3)\}y-8$

$=6x+2y-8$

$\therefore 2x+5y-8$ ఴ $4x-3y$ మొత్తం $6x+2y-8$

ఉదాహరణ - 6

$3x^2-6x-2, 8x+5-x^2, -4+x+2x^2$ మొత్తం ఎంత !

సాధన :

మొదటి పద్ధతి :

(అడ్డువరుస పద్ధతి) $=3x^2-6x-2+8x+5-x^2-4+x+2x^2$

$=3x^2-x^2+2x^2-6x+8x+x-2+5-4$ (ఎందుకు ఇలా వ్రాశారు)

$=(3-1+2)x^2+\{(-6+8+1)\}x-2+5-4$ (ఎందుకు ఇలా వ్రాశారు)

$=(3+2-1)x^2+(8+1-6)x+5-2-4$ (ఎందుకు ఇలా వ్రాశారు)

$=4x^2+3x-1$

రెండవ పద్ధతి (నిలువ వరుస పద్ధతి)

$3x^2-6x-2,\qquad 8x+5-x^2,\qquad -4+x+2x^2$

ఈ కూడింటిని క్రింది విధంగా కూడా వ్రాయవచ్చును.

$3x^2-6x-2,\qquad -x^2+8x+5,\qquad 2x^2+x-4$

మూడు సమాసాలలోని సజతి ఎదాలును ఒక దాని దిగువ మరొకటి వ్రాయవలెను.

$$\begin{array}{r} 3x^2-6x-2 \\ -x^2+8x+5 \\ 2x^2+x-4 \\ \hline 4x^2+3x-1 \end{array}$$

పై సమాదానాన్ని పరిశీలించండి.

- మొదట బిజీయ సమాసలలోని పెద్ద ఘతం నుండి చిన్న ఘతంలోనికి వరుసలో వ్రాయడమయ్యినది. అనగా పదం మొదట పద్, తరువాత పదం తరువాత లేని పదాలు చివరకు వ్రాయడమయినది.
- సజతి పదాలు ఒక దాని దిగువన మరొక దానిని రాయబడినది.
- సజాతి పదాలను కూడిక చేసి మొత్తం కనుగొనబడినది.

అభ్యాసం 6.2

1. సజాతి పదాలను ఒకటిగా చేసి సూక్షికరించండి.

క) $21b-7a+3b-2a$

ఖ) $-z^2+13z^2-5^z+7z^3-15z$

గ) $3a-2b-c-5b+6c+2a$

ఘ) $6ab+2a-3ab-ab+5a$

ఙ) $5x^2y-5x^2+3yx^2-3y^2+x^2+y^2+4xy^2-2y^2$

2. మొత్తం కనుగొనండి.

క) $3mn, -5mn, 8mn, -4mn$ ఖ) $5a, 8a, -9a, -2a$

గ) $a+b-3, b\ -2a+3$ ఘ) $-7mn+5, 2mn+2$

ఙ) $x^2-\ 2y+3, 3y^2+5y-7$ చ) $14x+10y-12xy-13, 18-7x-10y+8xy$

ఛ) $5m-n+5, 3m+4n-1$ జ) $x^2-y^2-1, y^2-1-x^2, 1-\ x^2y^2$

6.2.2 బీజగణిత సమాసాల తీసివేత -

పూర్ణ సంఖ్యల తీసివేతను గూర్చి అరవ తరగతిలో

తెలుసుకున్నాం.

ఉదాహరణకు -

$$5-(-3)=5+3=8$$

అనగా a, b లు రెండు పూర్ణసంఖ్యలైనచో $\mathbf{a-b=a+(-b)}$

ఉదాహరణ 7

$8xyz \quad -5xyz$

సాధన -

$8xyz-(-5xyz)$

$=8xyz+5xyz \quad [-5xyz$ (యొక్క విలోమమును కూడిక చేయబడైను)

$=(8+5)xyz=13xyz$ (విభాగ న్యాయం)

ఉదాహరం-8

$2a+5b-3c$ నుండి $a+3b-2c$ ను తీసివేయుము.

సాధన -

అడువరుసపద్ధతి

$(2a+5b-3c)-(a+3b-2c)$

$=2a+5b-3c-a-3b+2c$ (ప్రతీ పదంయొక్క విలోమం)

$=2a-a+5b-3b-3c+2c$ (సజాతీయ పదాలు కుడిక)

$=(2-1)a+(5-3)b+\{(-3)+2\}c$ (సజాతి పదాల కూడిక)

$=a+2b-c$

రెండవపద్ధతి నిలువ వరుస పద్ధతి

$$\begin{array}{r} 2a+5b-3c \\ -a\ -3b+2c \\ \hline a\ +2b-c \end{array}$$

ఉదాహరణ 9

$3a-2b+c,\ 3b-5c+2a \quad c-a+2b$ లను కూడి అమొత్తం నుండి $4c-2a+2b$ ను తీసివెయండి.

సాధన -

$3a-2b+c,\ 3b-5c+2a$ మరియు $c-a+2b$

$=3a-2b+c+3b-5c+2a+c-a+2b$

$=3a+2a-a-2b+3b+2b+c+c-5c$

$=(3+2-1)a+\{(-2)+3+2\}b+(1+1-5)c$

$=4a+3b-3c$

ఇప్పుడు - $4a+3b-3c$ నుండి $4c-2a+2b$ ను తీసివేయండి.

$=(4a+3b-3c)-(4c-2a+2b)$

$=4a+3b-3c-4c+2a-2b$

$=4a+2a+3b-2b-3c-4c$

$=(4+2)a+(3-2)b+\{(-3)+(-4)\}c$

$=6a+b-7c$

జవాబు $=6a+b-7c$

అభ్యాసం 6.3

1. తీసివేయుము -

క) $-5y^2$ y^2 ఖ) $-12xy$ $6xy$ గ) $5mn$ $3nm$

ఘ) $3a^2b$ $-2a^2b$ ఙ) $-8xyz$ $7xyz$ చ) $-7xy$ $-8xy$

2. తీసివేయుము -

క) $5a+b$ $3a-2b$ ఖ) $5xy-4xyz-2xy$ $3xyz+5xy-2xy$

ఘ) $5p-q-2r$ $3p-2q+r$ ఙ) $-m^2+5mn+2n^2$ $4m^2-3mn+5n^2$

3. క) $2x$ నకు ఎంత కూడిన మొత్తం $5x$ అగును ?

ఖ) $7xy$ నకు ఎంత కూడిన మొత్తం $3xy$ అగును ?

గ) x^2+xy+y^2 నకు ఎంత కలిపిన మొత్తం $2x^2+3xy$ అగును?

ఘ) $8x^2y$ నుండి ఎంత తీసివేసిన $3x^2y$ వచ్చును.

ఙ) $2a+8b+10$ నుండి ఎంత తీసివేసిన $-3a+7b+16$ వచ్చును.

చ) $x^2-2xy+3y^2$ కంటె $-x^2-5xy-2y^2$ ఎంత ఎక్కువ ?

4. క) $2xy-zy-zx$, $2yz-zx+xy$ మొత్తం నుండి $xy-yz-zx$ ను తీసివేయబడిన వచ్చునది ఎంత ?

ఖ) $3x-y+11$, $-y-11$ ల మొత్తం $4x-3y+5$ కంటె ఎంత తక్కువ ?

గ) $2x+y-3z$, $x-y+z$ మొత్తం కంటె $5x-7y+z$ ఎంత ఎక్కువ ?

6.3 సమకరణాలు - పాట సాధన -

ఐదవ అధ్యాయంలో ఒకటిగాని అంతకంటె ఎక్కువ చలరాశులను తీసుకొని వేరువేరు బిజాయ సమాసాలను నిర్మంచిటకు తెలుసుకున్నాం. ఒక చలరాశి వివిధ సంఖ్య విలువలును సూచించునవి. అవి వేరు వేరు అక్కరాలు ద్వారా గుర్తించుబడునని తెలుసుకున్నాం సాధరణంగా x, y, z, l, m, n మొ అక్షరాల ద్వారా చలరాశులను సూచించబడును.

కింది తరగతిలో మనకు విధముగ ప్రశ్నలు అడగబడనని ఒక ప్రశ్నను వేరు రుపాలలో తెలియచేయుటకు ఒక ఉదాహరణను చూడండి.

మొదట ప్రశ్న - ఏ సంఖ్యకు 7 కలిపిన 11 వచ్చును.

రెండవ ప్రశ్న - శాళీలను పూరించుము ....తో 7 ను కూడిన మొత్తం 11 అగును.

మూడవ ప్రశ్న - $*+7=11$

($*$) గుర్తులో గల అంకె ఏది ?

మొజటి ప్రశ్నలో ఏ సంఖ్య, రెండవ ప్రశ్నలో ఖాళీ సూచన (..................గుర్తు) మూడవ ప్రశ్నలో ($*$) గుర్తులన్ని ఒక తెలయని సంఖ్యకు గుర్తులు ఇప్పుడు తెలియని సంఖ్యను మనం ద్వారా సూచిస్తు తిరిగి మూడవ ప్రశ్నను రాద్దం. ఇప్పుడు మూడవ ప్రశ్న యొక్క మరొక రూపం - $x+7=11$

అనగా ఈ ప్రశ్నను క్రింది విధంగా ప్రాయవచ్చును.

నాల్గవ ప్రశ్న - "$x+7=11$ అయినచో x విలువ ఎంత ?

ఇచ్చట బీజయ సరూపం $x+7$ ను మరొక రాశి 11 లో సమాసం అని చెపుబడినది. రెండు రాశులను సమానం అనే ఒక గుర్తు ఇది. దీనినే సమీకరణం అంటారు. సమీకరణంలో గల x ను సమికరణంలో చలరాశి అని అంటారు. మొదటి ప్రశ్నకు బివాడలను మనం క్రింది తరగతులో కింది విధంగా చెప్పబడినది.

నిర్ణయ సంఖ్య $=11-7=4$

ప్రశ్న 4 లలో గల సమికరణంలో చలరాశి x నకు 4 తీసుకున్నాచో అది కాస్తంవం అగును

$x+7=11, x$ స్థానంలో 4 ను తీసుకొనినచో $4+7=11 or 11=11$ అది వాస్తవం.

ఒక వేళ ఈ సమకరణంలో x స్థానంలో 5 ను తీసుకొనినచో ఏమగును?

$x+7=11$

$5+7=11$ (x స్థానంలో 5 ను తీసుకొనబడినది)

$\Rightarrow 12=11$

ఇది సర్రసదికాదు

ఈ విధంగా పరీక్షించి x స్థానంలో 4 మినలో లే టతర సంఖ్యల రావని మనం తెలుసుకొగలుగుతాం.

x విలువ 4 అయినచో సమకరణం సాధన అగును.

కాబట్టి $x+7=11$

$\therefore$ సమీకరణం సమాధానం $x=4$

క్రింది సమీకరణంలోని ఖాళీగదులను పూరించుము. జవాబు ఔను లేక

వరుస సంఖ్య	సమికరణం	విలువ	సమికరణం సాధన అగును/కాదా ?
1	$x+3=0$	$x=3$	
2	$x+3=5$	$x=2$	
3	$3x=1$	$x=1$	
4	$\frac{3}{x}=5$	$x=15$	
5	$5x=16-1$	$x=3$	
6	$\frac{m}{3}=2$	$m=6$	
7	$a-7=1$	$a=6$	
8	$a+3=2a$	$a=3$	

కింది పట్టికలో విషయాన్ని ఎడమ ప్రక్క దానికి సరైన గణిత సంకేతాన్ని కుడి ప్రక్కన రాయబడినది.

విషయం	గణిత సంకేతం
(A) 4 లో ను కూడిన 9 వచ్చును.	(1) $4+x=9$
(B) నుండి 7 తగ్గించినచో 6 అగును.	(2) $x-7=6$
(C) యొక్క 9 రెట్లు 12 లో సమానం.	(3) $9x=12$
(D) యొక్క 2 రెట్లు 6 కలిపినచో 18 అగును.	(4) $2y+6=18$
(E) యొక్క రెండు రెట్లు 6 కలిపినచో 18 అగును.	(5) $x+2b=15$

పై పట్టికలో కుడి ప్రక్కన గల సమికరణంలోని రెండురాశులు సమానంగా కలపు వీటిని ఒక్కొక్క సమికరణం అంటారు. మొదటి నాలుగు సమికరణాలలో ఒక్కొక్క చలరాశి లేక కలవు. వీటిని ఒకే చలరాశి గల సమికరణ అంటారు. (5) లో గల కమికరణ ను రెండు చల రాశులు గల సమికరణం అంటారు. ఒక సమికరణంలోని చలరాశి యొక్క అత్యధిక పరిమాణం 1 అయినచో దానిని సరళ లేక ఏకఘత సమీకరణ అంటారు. పై పట్టికలోని సమికరణాలన్ని ఏకఘత సమికరణాలే.

ఈ అధ్యాయంలో మనం కేవలం ఒకే చలరాశ ఏకఘత సమికరణాంను గుర్చి తెలుసుకుందాం.

- రెండు బిజయ సమాసల మధ్యగల సమానతను సమికరణం అంటారు.
- సమికరణంలో రెండు ప్రక్కలుంటాయి. ఎడమ ప్రక్క, కుడి ప్రక్క సమీకరణంలోని రెండు ప్రక్కలలో కనీసం ఒక ప్రక్కనందు చలరాశి ఉండుట తపునిసరి.

- సమీకరణంలో వున్న చలరాశుల అత్యధిక ఘాతంను అనుసరించి సమీకరణం పేర్లు ఉండును. అవి - ఏకఘాతీయ, ద్విఘాతీయ, మొదలగునవి.
- సమీకరణంలోని చలరాశుల సంఖ్యను అనుసరించి కూడి వాటికి పేర్లు కలవు. అవి ఒకే చలరాశి గలవి. రెండు చలరాశులు కలిపి మొదలగునవి.
- సమీకరణంలో లభించిన విలువను సమాధానం అంటారు. ఒకే చలరాశి గల ఏకఘాతీయ సమీకరణం, నకు ఒకే సమాధానం ఉండును.

అభ్యాసం 6.4

1. క్రింది సమీకరణాలలో ఒకే చలరాశి గల సరళరేఖ లేక ఏకఘాతీయ సమీకరణాలను వ్రాయండి.

(క) $2x + 3 = 7$ (ఖ) $y + 5 = x + 2$ (గ) $z + 2 = 7z - 4$

(ఘ) $2x + 7 = 5 + x$ (ఙ) $y - 7 = 5y - 8$ (చ) $xy - 5 = x + 3$

(ఛ) $x^2 - 3x = 2$ (జ) $2x - 7 = 8$

2. x ను ఒక చలరాశిగా తీసుకొని కింది వాటిని సమీకరణాలుగా మార్చండి.

క) ఒక సంఖ్య నుండి 3 తీసివేసినచో 7 మిగులును.

ఖ) 10 ఒక సంఖ్య యొక్క రెండు రెట్లు కంటె 4 తక్కువ.

గ) ఒక సంఖ్య యొక్క మూడువంతులలో ఒక వంతు 6 అగును.

ఘ) ఒక సంఖ్య 5 కంటె ఎంత ఎక్కువో 15 కంటె అంత ప్రక్కన.

ఙ) ఒక సంఖ్య యొక్క 6 వంతులలో 7 తీసివేస్తే 3 మిగులును.

చ) రమ ప్రస్తుత వయసు సంవత్సరాలు (i) 5 సంవత్సరాల తరువాత ఆమె వయిసు ఎంత ?

(ii) 3 సంవత్సరాలకు మూడు అమె వయుసు ఎంత ?

3. క్రింది సమీకరణాలను సాధరణ వాక్యాలలో మార్చి వ్రాయండి.

(క) $x - 5 = 9$ (ఖ) $5p = 20$

(గ) $3n + 7 = 1$ (ఘ) $x = -2$

4. క్రింది ప్రచనాలలోని చలరాశులను x గా తీసుకొని వాటిని సమీకరణాలుగా మర్చి వ్రాయండి.

క) ఏ సంఖ్య యొక్క రెండు వంతులు 16 అగును ?

ఖ) ఏ సంఖ్య నుండి 7 తీసివేస్తే 12 విగులును ?

గ) ఏ సంఖ్య యొక్క మూడవ వంతు 5 లో సమనం.

ఘ) ఏ సంఖ్యలో నాల్గవ 5 వంతు 5 అగును.

ఙ) ఏ సంఖ్య కంటె 8 అధికమైనచో అది 15 అగును.

5. క్రింది సూచనలను ఆధాంగా చేసుకొని సమీకరణాలను వ్రాయండి.

క) రోజీ నాన్నగారి వయస్సు 49 సం॥ నాన్నగారి వయసు రోజీ వయస్సు యొక్క మూడు రెట్ల కంటె 4 సం॥ ఎక్కువ. రోజీ వయసును సం॥ గా తీసుకొండి.

ఖ) ఇర్ఫాన్ వద్ద 37 మార్బల్స్ కలవు. పరిమిళ వద్ద గల మార్బుల్ యొక్క 5 రెట్లు కంటె 7 అధికంగా ఇర్ఫాన్ వద్ద కలవు. అయిన పరిమిళ వద్ద ఎన్ని మార్బల్స్ కలవు ?

6.4 సమీకరణాలను సాధించు పద్ధతి -

ఇంతకు ముందు సమీకరణం, దాని సాధన గూర్చి తెలుసుకున్నాం. వాటిని గుర్తు చేసుకుందాం.

$4x+5=17$ ఒక సమీకరణం. దానిలోని చలరాశి యొక్క విలువను సమికరణం యొక్క సాధన అంటారు ఏ సంఖ్య యొక్క 4 రెట్లును 5 అధికం అయినచో అది 17 తో సమానమగును. అ సంఖ్యను తెలుసుకుందాం రండి. అందు కొరకు క్రింది ప్రణాళికను అనుసరించాలి.

ను 0 అనుకుందాం.

$4x+5=4\times0+5=0+5=5$

ఒక వేళ x ను 1 అనుకున్నాచో - $4x+5=4\times1+5=4+5=9$

x ను 2 అనుకుందాం అవుడు - $4x+5=4\times 2+5=13$

x విలువ 3 అయినచో - $4x+5=4\times3+5=12+5=17$

ఈ విధంగా $4x+5=17$ సమీకరణం యొక్క సమాధానం 3 అగును.

$\therefore 4x+5=17$

ఉదాహరణ-10

$x-7=-3$ సాధించండి.

సాధన -

అనునది ఇచ్చట ఇచ్చట x - 7 = 3 ఒక సమికరణం సమికరణం ఎడమ వైపు x - 7 కుడివైపు 3 ఇప్పుడు సమీకరణంలోని విలువను వరుసగా 0, 1, 2... మొదలైన విలువలను తీసుకొని ఎడమ వైపు భాగాన్ని సూక్షికరించాలి. ఏ విలువలో ఎడమ వైపు కుడివైపు విలువలు సమానం అగునో చుడండి.

సమికరణం	చలరాశి విలువ	ఎడమవైపు	కుడివైపు
$x-7=-3$	0	-7	-3
	1	-6	-3
	2	-5	-3
	3	-4	-3
	4	-3	-3

ఇచ్చట విలువ   అయినచో సమికరణంలోని ఎడమ భాగం, కుడిభాగం సమానం అందుచేత   అగును.

మరొక ఉదాహరణలో ఐదే ప్రణాళికలో చేద్దాం రండి.

మీకు తెలుసా ?

సమీకరణంను సాధించు చల రాశి విలువే సమీకరణా సమాధానం అగును.

ఉదాహరణ - 11

$2y+7=1-y$ ను సాధించండి.

సాధన

$2y+7=1-y$ సమికరణంలో రెండుప్రక్కలందు చలరాశి y కలదు. y ను వివిధ విలువలను ఇచ్చి సమికరణంలోని ఎడమ భాగాన్ని కుడి భాగాన్ని సూక్షికరణంచిలి. y యొక్క ఏ విలువలో సమికరణం సాధిచబడుతూందో చూద్దాం.

సమీకరణం	చలరాశి y విలువ	ఎడమ వైపు	కుడివైపు
$2y+7=1-y$	0	7	1
	1	9	0
	-1	5	2
	-2	3	3

పట్టికలో y కొరకు తీసుకున్న సంఖ్యలను చూసి రోశణ మొదట ఉదాహరణలో మనం 0,1,2,3..... మొదలైన విలువలను తీసుకలనోం. ఇచ్చట y విలువలను 1 తరువత -1 ఎఌదుకు తీసుకున్నాం.

అమె ప్రక్కన వాళ్ల పెద్దక్క సీమ ఉండెను. అమె విలువ 0 తీసుకున్నా మో ఎడమ పై పు కుడి ప్రక్క లందు వచ్చే విలువల భేదం ఎంతో చెప్పండి ?

రోషణ లెక్కించి $7-1=6$ అన్నది.

తిరిగి విలువ 1 తీసుకొవడం వలన ఎడమ, కుడి వైపులందు వచ్చిన విలువల భేదం ఎంత అవుతుంది ? రోషతీ మళ్ళి లెక్కించి 9-0 9 అనినది. ఇపుడు సీమ రెండు ప్రక్కలందు వచ్చే విలువల భేదం అధికం కావడం కనిపిస్తుంది. ఒక వేల విలువ 2 తీసుకున్నచో రూ భేదం ఇంకా పెరుగుతుంది తీనిని పరిక్షచేసి చెప్పవచ్చును. కావున విలువను ధనాత్మక సంఖ్యలకు భదులు ఋణాత్మక సంఖ్యలనే తీసుకొకలేను.

ఇప్పుడు రోషణకు 1 తరువాత -1 ఎందుకు తీసుకోవలెనో అర్థం అయినది. ఇచ్చట y విలువ -2 తీసుకున్నాచో సమీకరణం రెండువైపులందు గల విలువలు సమానం అగును. అనగా y విలువ -2 అయినచో సమికరణం సాధించబడినది.

$\therefore$ సమికరణం సమాధానం $y = -2$

దీనికి అధిక సమయం పడుతుంది. సమికరణం యొక్క విలువ పెద్ద సంఖ్య అయినచో ఈ పద్ధతిలో సమాధానం పొందుటకు అధిక సమయం కూడా పడుతుంది. అందుచేత సమాధానికి ఒక సరళమైన ప్రణాలికను అవలంబించాలిట. దానిని గూర్చి తెలుసుకుందాం.

సమికరణాన్ని ఒక సామాన్య త్రాసులో సరిపోల్చినచ్చో దీని రెండు పోలియుండును. సమానం (=) గుర్తునకు ఎడమ వైపునగల భాగం, ఎడమ పణింలోని గుర్తు కుండి వైపులోని భాగం కుడి పణింలోని పదార్ధాలను సరిపోలును. సమానం (=) గుర్తు రెండింటి సమానతను సూచించినం.

ఎడమ పళింలోని గుర్తు, కుడి పళ్ళింలోని పదార్ధాలు రెండుంటి బరువు సమానమైనచో త్రాసురండం భుమికి సమాంతరంగా ఉంటుంది. అపుడు త్రాసు సమతుల్య స్థితిలోనే ఉందని అర్ధాం. ఎడమ వైపున అధిక గుళ్ళవేస్ కుడీవైపు అందుకు తగిన పదార్ధాలు తీసినచో వ్రాసు సమతళస్థితిలో ఉంటుంది. అదే విధంగా సమాన బరువు గల గుళ్ళను, పదార్ధాలను త్రాసునుండి తీసివేసిన దాని స్థితిలో మార్పురాదు.

ఒక సమికరణం కూడా త్రాసును పోలింటుఇది. అందుచేత సమీకరణం దిగమంలో కింది నియమలను పాటించవలసి ఉంటుంది.

క) ఒక సమీకరణంలోని రెండు వైపులందు సమాన సంఖ్యను కూడినచో సమానత్వంలో మార్పు రాదు స్రంకలన నియమం)

$x+3=7$ అయినచో $x+3+5=7+5$

ఖ) ఒక సమికరణంలోని రెండు ప్రక్కల నుండి సమాన సంఖ్యను తీసివేసినచో సమాన మార్పురాదు. (వ్యవకలన నియమం)

$3x+7=10$ అయినచో $3x+7-7=10-7$ అనగా $3x=3$

గ) ఒక సమికరణంలోని రెండు వైపులను ఒక సమాన సంఖ్యచే గుణించినచో సమానతల మార్పురాదు. (గుణకార నియమం) $\frac{x}{2}=5$ అయినచో $\frac{x}{2}\times 4=5\times 4$

$2x=20$

ఘ) ఒక సమికరణంలోని రెండువైపులను ఒక సమాన సంఖ్యచే భాగించినచో సమానతల మార్పు రాదు

$3=20$, $\frac{x}{2}\times 4=5\times 4$

$x=7$

ఉదాహరణ - 12

సమాధానము చేయండి : $x+3=9$

(ఇరువైద్యల నుండి 3 తీసివేసినచో)



సమాధానము

$$x+3=9$$

లేద $$x+3-3=9-3$$

$$x=6$$

$$\therefore \quad x=6$$

చూసి చెప్పండి -
పైనున్న సమీకరణం నుండి కేవలము పడమవైపు నుండి 3 ను తీసివేసినచో సమీకరణం సమానమగునా ? ఎందు చేత ?

ఈ సమాధాన ప్రక్రియను చూసి రేఖ తీన స్నేహితుడు విల్లుని అడిగెను్యా సమీకరణము యొక్క ఇవువైదుల నుండి 3 ను తీసివేయ వలెనని ఎట్లు తెలుసుకొంటేరి ?

సమీకరణం ఎడమ వైపులో గల అజ్ఞాతరాశి x లో +3 గలదు. నునకు విలువ అవసరము కాబట్టి ఎడమ వైపులో కేవలము ను ఉంచవలెను. అందువలన ఎడమ వైపున గల x తో కలుపబడిన 3 ను తీసివేయవలెను. కలపబడిన 3ను తీసివేయుటకై 3 ను తీసి వేయవలెను.

దీనిని వినిరేఖ ఇట్లు చెప్పెను. ఒకనీళ ఎడమవైపులో x-3 ఉన్న ఎడల మనము ఇరువైపులు ను కలిసి ఉ ంటెయి.

చూసి చెప్పండి-
సమీకరణం యొక్క ఎడమ వైపున ఒకవేళ $2x$ ఉన్నచో సమాధానము ఏమి చేసి ఉండేవాళ్లం?

ఉదాహరణ - 12

సమాధానము చేయండి : $x-3=7$

సమాధానము $$x-3=7$$

$$x-3+3=7+3$$

$$x=10$$

చూసి చెప్పండి -
ఉదాహరణ 13 లో ఎడమవైపులో గల 'x'లో 3 ను ఎందుచే కలుపబడినది ?

స్వచ్ఛత పరీక్ష :

=10 అయిన, సమీకరణం ఎడమ వైపు $= x-3=10-3=7=$ కుడివైపు

$\therefore$ ఎడమ వైపు = కుడివైపు

ఉదాహరణ -14

సాధించండి : $7x+41=62$

సాధన :



$7x+41=62$

లేక $7x+41-41=62-41$

(రెండువైపుల నుండి 41 ని తీసిన xx యొక్క విలువ లభించును)

లేక $7x+0=21$

లేక $7x=21$

లేక $\frac{7x}{7}=\frac{21}{7}$ (రెండువైపుల 7 చే భాగించిన)

లేక $x=3$

స్వచ్ఛత పరీక్ష :- x విలువ ఎడమ వైపు 3 తీసుకొన్నచో

ఎడమ వైపు $= 7x+41=62$

లేక $7\times 3+41=21+41=62=$ కుడివైపు

$\therefore$ ఎడమ వైపు = కుడివైపు

ఉదాహరణ 15

సాధించండి $: 2x-\frac{1}{3}=\frac{2}{3}$

సాధన: $2x-\frac{1}{3}=\frac{2}{3}$

లేక $2x-\frac{1}{3}+\frac{1}{3}=\frac{2}{3}+\frac{1}{3}$

లేక $2x=\frac{2+1}{3}=\frac{3}{3}$

లేక $2x=1$

లేక $x=\frac{1}{2}$

స్వచ్ఛత పరీక్ష :-

ఎడమ వైపు $= 2x-\frac{1}{3}$

కుడివైపు

ఎడమప్రక్క = కుడివైపు

గుర్తుంచుకొండి -

సమీకరణం ఎడమ వైపు చలరాశి (x, y లేక ఏదైనా) గల పదంలో కలిసియున్న నియమాన్ని తీసివేయునప్పుడు కూడిక నియమాన్ని పాటించవలెను.

ఎడమ వైపు కేవలం రాశి x గల మనం ఉన్నప్పుడు దాని గుణకంగా ఉన్న సంఖ్యను తీసివేయుటకై అసంఖ్య x ను గుణిస్తనచో భాగహర నియమాన్ని భాగిస్తున్నచో గుణకారనియమాన్ని పాటించవలెను.

క)

(ఇచ్చట ఎడమవైపు -10 ఉండుట వలన దానిని తోలగించు ఒక్ర ఎడమవైపు +10 ను చేర్చ వలెను)

దాని వలన ఎడమవైపు -10 ను తొలగించుటకై ఇరువైపులావ 10 చేర్చడమైనది.

ఖ)

పై విధంగానే ఎడమవైపున గల 12 ను తలగించుటకై ఇరుమైపు లా 12 ను తీసివేయాలి.

గ) విషయంలో ఎడమ వైపు 3 ను తోలగించుటకై ఇడమవైపులా 3 చే భాగించవలెను.

ఎడమ వైపు ను గుణిస్తున్న 3 కుడివైపు భాగహారం చేయబడినది.

$\frac{x}{5}=2$ విషయంలో ఎడమ వైపు 5 ను తొలగించుటకై ఇరువైపులో 5

`

$$\frac{x}{5}=2$$

$$\frac{x}{5}\times 5=2\times 5$$

$$x=2\times 5=10$$

ఇచ్చట ఎడమ వైపున గల యొక్క విభజకం 5 ను తొలగించుటకై మనం ఇరువైపు లందు 5 చే గుణించం. దాని వలన.

$-\frac{x}{5}=2$ లేక

$$x=2\times 5=10$$

ఎడమ వైపున తొలగించిన సంఖ్య నుండి. కుడివైపుకు వచ్చింది. దీన్ని పార్శ్వపరివర్తన ప్రక్రియ అంటారు. మనం సమీకరణాన్ని సాధించునపుడు సంకలన నియం, వ్యవకలన నియమం ప్రయోగించకుండానే పార్శ్వ పరివర్తన పద్ధతిలో సమికరణాన్ని సాధించవలెను.

ఉదాహరణ 16

: $4m+12=20$ ను సాధించండి.

సాధన

$4m+12=20$

$4m=20-12$ (12 యొక్క పార్శ్వ పరివర్తనం)

$4m=8$ (4 యొక్క పార్శ్వ పరివర్తనం)

$m=\frac{8}{4}$ లేక $m=2$

$\therefore$ సమీకరణం యొక్క $m=2$ సమాధానం

మీకు తెలుసా ?

ఒక రాశిని పార్శ్వపరివర్తనం చేయనప్పుడు దాని గుర్తు మారుతుంది.

ఉదాహరణ 17

: $2p-1=p+5$ ను సాధించండి.

సాధన -

$2p-1=p+5$

$2p-p=1+5$ (ఇచ్చట -1 పార్శ్వ పరివర్తనం వల్ల కుడి వైపుకు పార్శ్వ

$p=6$ (జవాబు)

పరివర్తనం వలన ఎడమ వైపుకు చేరును. ఇప్పుడు దానికి వ్యతిరేక పరిస్థితులను పరిశీలిందాం.

వల్ల బల్ల పై $x=4$ అని వ్రాసింది.

దీనిని పరిశీలించిన కమల $x+5=9$ అని వ్రాసింది.

సుబ్రత్ హఠాత్తుగా నిలబడి $3x+2=14$ అని వ్రాశాడు.

కమల, సుబ్రత్ లు వ్రాసిన సమీకరణాలు రెండింటిని సాధించండి. దీవళ నల్లబల్ల తీసుకొని మరిరెండు సమీకరణాలను సాధించండి.

ప్రయత్నించండి.

- $a=6$ తీసుకొనుము.
- దీనిలో నాలుగు వేరువేరు సమీకరణాలను తయారు చేయుము.
- మీరు తయారు చేసిన నాలుగు సమీకరణాలను మీ తరగతిలోని నలుగురు పిల్లలకు ఇచ్చ వాటిని సాధరంచమని చెప్పండి.
- వారికి a విలువ ఎంత వచ్చింది.
- వారికి $a=6$ వచ్చిందా ?

అభ్యాసం 6.5

1. ప్రతీ సమీకరణం కొరకు బ్రాకెట్లులో ఇచ్చిన జవాబులలో సరైన దానిని ఎన్నుకొని వ్రాయండి.

క) $3x-7=2$ [0, 1, 2, 3]

ఖ) $2y+3=y+2$ [0, 1, −1, 2]

గ) $\frac{z}{5}=3$ [12, 15, 18, 9]

ఘ) $\frac{y}{5}-2=1$ [4, 8, 12, 15]

ఙ) $30-5x=x-6$ [2, 5, 6, −6]

2. చలరాశి కొరకు వివిధ విలువలను తీసుకొని సాధింతి ఋజువు చేయండి.

క) $2x+3=13$ ఖ) $3-x=x-5$

గ) $4x=20$ ఘ) $3y-2=7$

3. సమీకరణంలో సంకలన, వ్యవకలన, గుణకార, భాగాహారాలలో సరైన నయమం వినియోగించుకొని సమీకరణాలను సాధించండి ?

క) $x+5=2$ ఖ) $z-4=0$

గ) $y-3=2-y$ ఘ) $5x-3=2$

4. పార్శ్వ పరివర్తన ప్రక్రియను ఉపయోగించి సమీకరణాలను సాధించండి.

క) $3x-2=46$ ఖ) $5m+7=17$ గ) $2q+6=12$

ఘ) $\frac{2a}{3}=6$ ఙ) $\frac{3p}{3}=6$ చ) $2q+7=q+9$

పయత్నించండి -

నీ వయసు ఎంత ?

- నీ వయసు ఎవ్వరితో కొంత అనుకొని దానికి 5 కూడండి.
- వచ్చిన మొత్తానికి 2 చే గుణించండి.
- లబ్ధం నుండి 10 ను తీసువేయండి.
- వచ్చిన సంఖ్యలో నీవు ఊహించిన వయసు సంఖ్య తీసివేయుము.
- ఇప్పుడు నీకు వచ్చిన సంఖ్య నీవు అనుకున్న సంఖ్య అయిందా ?

దీనిని ఎలా తెలుసుకొగలరు. దీనిని క్రింది విధంగా వ్రాయండి.

నీ వయసు అనుకొనుము.

వయసునకు 5 ను కుడగా $=x+5$

మొత్తానికి 2 చే గుణించగా $=2(x+5)=2x+10$

దానినుండి 10 ను తీసివేయగా $=2x+10-10=2x$

నీవు అనుకున్న నీ వయసు వచ్చింది. $2x-x=x$

ఈ విధంగా మనం అనేక సమస్యలను తయారుచేసి సాధించవచ్చు.

ఏదైనా ఒక సంఖ్యను 2 చే గుణించి 3 కలిపిన 5 వచ్చును.

$,2x+3=5$

ఇటువంటి సమీకరణాలు అనేకం చేయవచ్చును.

త్రిభుజ ధర్మాలు

7.1 ఉపోద్ఘాతం -

A, B, C లు ఒకే సరళరేఖలో లేని మూడు బిందువులు అయినచో $\overline{AB}, \overline{BC}, \overline{CA}$ లు రేఖ ఖండాలు మాడింది ద్వారా ఏర్పడిన బొమ్మ ఒక త్రిభుజం అగును. దానిని ΔABC (పటం 7.1) త్రిభుజం ఇది ఒక సంవృత పటం.



పటం 7.1

A, B, C లను ΔABC యొక్క శీర్షబిందువులు అందురు.

$\overline{AB}, \overline{BC}, \overline{CA}$ లు ΔABC యొక్క భుజాలు అందురు.

$\angle A, \angle B, \angle C$ లు ΔABC యొక్క మూడు కోణాలు.

$\angle A$ కు ఎదురుగా ఉన్న భుజా $\overline{BC}, \overline{BC}$ భుజానికి ఎటురుగా ఉన్న కోణం $\angle A$ అయింది.

క) అదేవిధంగా $\angle B, \angle C$ లను ఎదురుగా ఉన్న భుజాలను వర్తించండి.

ఖ) xyz పేరు గల ఒక త్రీభుజాన్ని నిర్మించాలి. దాని $\overline{xy}, \overline{yz}, \overline{zx}$ భుజాలకు ఎదురుగా నున్న కోణాలన వ్రాయుము.

భుజలు పొడవులను అనుసరించి త్రిభుజలు మూడు రకాలు

(క) సమబాహు త్రిభుజ (ఖ) సమద్విబాహుత్రిభుజ (గ) విషమ బాహు త్రిభుజ

కోణల అనుసరించి త్రిభుజాలు మూడు రకాలు

(క అల్పకోణ త్రిభుజ (ఖ) అధిక కోణ త్రిభుజ (గ) లంబకోణ త్రిభుజాలు

అభ్యాసం 7.1

1. (క) ΔPQR లో $\overline{QR}$ నకు ఎదురుగా ఉన్న కోణం పేరు వ్రాయండి.

   (ఖ) ΔDEF లో $\angle E$ నకు ఎదురుగా ఉన్న భుజ పేరు వ్రాయండి.

   (గ) ΔKLM లో M శీర్షమునకు ఎదురుగా నున్న భుజం పేరు వ్రాయండి.

2. క్రింది త్రిభుజలలో భుజాల పొడవులు, కోణాల పరిమాణం ఇవబడినది. వాటిని చూసి క్రింది ప్రశ్నలకు సమాధానం వ్రాయండి.













సంబంధించిన త్రిభుజా పేరు వ్రాయండి.

క)	విషమబాహు త్రిభుజ	ఖ)	సమద్విబాహు త్రిభుజ	(గ)	సమబాహు త్రిభుజ
(ఘ)	లంబకోణ త్రిభుజ	(ఙ)	అధికకోణ త్రిభుజ	(చ)	అల్పకోణ త్రిభుజ

7.2. త్రిభుజమునకు సంబంధించిన విభిన్న స్వతంత్ర రేఖా ఖండాలు.

క) త్రిభుజ మధ్య గత రేఖ -



7.2

ఘటం 7.2 లో గల ΔABC లో $\overline{BC}$ భుజాన్ని చూడండి.

$\overline{BC}$ భుజం మధ్య బిందువు D. $\overline{BC}$ భుజానికి ఎదురుగా నున్న శీర్షం $A, \overline{AD}$ ను ΔABC యొక్క మధ్యను గలరేఖ అంటాయి.

అందుచేత

> త్రిభుజంలోని ఒక భుజం యొక్క మధ్య బిందువు ఆ భుజం యొక్క ఎదురుగా ఉన్న శీర్ష బిందువులను కలువు రేఖ ఖండమును ఆ త్రిభుజం యొక్క మధ్యగతరేఖ అంటారు.



7.3

ఘటం 7.2 లో నిర్మించిన మధ్యమం $\overline{BC}$ యొక్క మధ్య గతరేఖ అగును. $\overline{CA}, \overline{AB}$ లు మధ్యబిందువులను తీసుకొని మరి రెండు మధ్యములను నిర్మించవచ్చు అది ఘటంలో చూపబడినవి.

ప్రయత్నించండి. :

- ఒక త్రిభుజన్ని నిర్మించి దానికి DEF అని పేరుపెట్టండి.
- ΔDEF యొక్క భుజం $\overline{DE}, \overline{EF}, \overline{FD}$ మధ్య బిందువులను గుర్తించండి.ఆ మూడు మధ్య బిందువులను K, L, M అని పేరు పెట్టండి.
- $\overline{KF}, \overline{LD}, \overline{ME}$ మూడు మధ్యమూలను నిర్మించండి $\overline{KF}, \overline{LD}$ ల ఖండని బిందువు మధ్యమము పైన ఉన్నాదా ? వెలుపవ ఉన్నదా? చూడండి? దానిని బట్టి ఏమి గమనించారు. $\overline{KF}, \overline{LD}$ ల ఖండన బిందువు $\overline{ME}$ పై ఉన్నదని మీరు గుర్తించగలుగుతారు. అనగా మూడు మధ్యములు ఒకే బిందువు మీదుగా పావును అని తెలుస్తుంది.

ఖ) త్రిభుజం ఎత్తు (ఉన్నతి)



ఘటం 7.4 లో గల ΔABC యొక్క శీర్ష బిందువు A నుండి $\overline{BC}$ పై $\overline{AD}$ లంబం గయ బడినది. $\overline{AD}$ ను ΔABC యొక్క $\overline{BC}$ భుజంపై గీచిన లంబం అందురు. $\overline{AD}$ పొడవును ΔABC యొక్క $\overline{BC}$ పై గల ఎత్తు అందురు. శీర్ష బిందువు B నుండి $\overline{AC}$ భుజంపైన C నుండి $\overline{AB}$ లపైకి లంబంలు గీయబడినది.



ప్రయత్నించండి :

- Δ DEF ను నిర్మించండి.
- సెటోస్కేయకి సహాయంతో D బిందువు నుండి $\overline{EF}$ పై లంబా గీయండి. లంబ పాడవు ను x అనుకొనుము.
- అదే విధంగా E బిందువునుండి $\overline{DF}$ పై లంబం నిర్మించండి. ఈ లంబ పాడమును Y అనుము. F
- బిందువు నుండి $\overline{DE}$ పై లంబం నిర్మించంజి. ఈ లంబ పోడమును Z అనుకొనుము. ఇప్పుడు ΔDEF లో $\overline{EF}$ పై లంబం $\overline{DX}$ పై లంబ $\overline{FD}$ పై లంబ $\overline{FZ}$ లు లభించాయి.
- DX, EY, FZ మూడు లంబాలు ఒకే బిందువు వద్ద ఖండించుకొనుచున్నాయా లేక వేరు వేరు బిందువుల వద్ద ఖండించుకొనుచూన్నాయా? చూడండి. లంబాలన్ని పరస్పరం ఒకే బిందువు వద్ద ఖండించుకొనుటను మీరు చూడగలుగుతారా?

7.3 త్రిభుజం యొక్క బాహు కోణం దాని ధర్మాలు ?


7.6

